## *సూరయె బనీ ఇస్రాయీల్, మక్కీ, రుకూ-12, ఆయతెః-111*

బిస్మిల్లా-హిర్రహ్మా-నిర్రహీమ్

1. సుబ్హే-నల్లజీ-అస్రా-బి-అబ్-దిహీ-లైలమ్-మినల్-మస్-జిదిల్-హేరామి-ఇలల్-మస్జిదిల్-అఖ్-సేల్-లజీ-బారక్నా-హౌలహూ-లి-నురి-యహూ-మిన్-ఆయాతినా. ఇన్నహూ-హువస్-సమీ ఉల్-బసీర్. 2. వ-ఆతైనా-మూసల్-కితాబ-వజ-అల్నాహు-హుదల్-లి-బనీ-ఇస్రాయీల-అల్లా-తత్-తఖిజూ-మిన్-దూనీ-వకీలా. 3. జుర్రి-య్యత-మన్-హేమల్నా-మఅ-నూహేన్. ఇన్నహూ-కాన-అబ్దన్-షకూరా. 4. వ-ఖజైనా-ఇలా-బనీ-ఇస్రా-యీల-ఫిల్-కితాబి-ల-తుఫ్-సిదున్న-ఫిల్-అర్జి-మర్ర-తైని-వల-తత్-లున్న-ఉలు వ్వన్-కబీరా. 5. ఫ-ఇజా-జాఅ-వఅదు-ఊలా-హువమా-బఅస్నా-అలై కుమ్-ఇబాదల్-లనా-ఉలీ-బాసిన్-షదీదిన్-ఫ-జాసూ-ఖిలాలద్-దియారి. వకాన-వ-అదమ్-మఫ్-ఊలా. 6. సుమ్మ-రదద్నా-లకు-ముల్-కర్రత-అలై-హిమ్-వ-అమ్-దద్నా-కుమ్-బి-అమ్వాలిన్-వ-బనీన-వ-జఅల్నా-కుమ్-అక్-సర-నఫీరా. 7. ఇన్-అహ్-సన్తుమ్-అహ్-సన్తుమ్-లి-అన్-ఫుసికుమ్-వ-ఇన్-అసాతుమ్-ఫ-లహా. ఫ-ఇజా-జాఅ-వఅ్-దుల్-ఆఖిరతి-లి-యసూఉ-వుజూ-హకుమ్-వలి-యద్-ఖులుల్-మస్-జిద-కమా-దఖలూహు-అవ్వల-మర్రతిన్-వలి-యుతబ్బిరూ-మా-అలౌ-తత్బీరా.

سبحٰن الذی ۱۵ ۲۸۳ بنی اسرآءیل ۱۷

سورۃ بنی اسرآءیل مکیۃ وھی مائۃ واحدی عشرۃ آیۃ واثنا عشر رکوعا

بسم اللہ الرحمٰن الرحیم ۝
سبحٰن الذی اسریٰ بعبدہ لیلا من المسجد
الحرام الی المسجد الاقصا الذی برکنا حولہ لنریہ من
اٰیٰتنا انہ ھو السمیع البصیر ۝ واٰتینا موسی الکتٰب و
جعلنٰہ ھدی لبنی اسرآءیل الا تتخذوا من دونی وکیلا ۝
ذریۃ من حملنا مع نوح انہ کان عبدا شکورا ۝
وقضینا الی بنی اسرآءیل فی الکتٰب لتفسدن فی الارض
مرتین ولتعلن علوا کبیرا ۝ فاذا جاء وعد اولٰھما بعثنا
علیکم عبادا لنا اولی باس شدید فجاسوا خلل الدیار
وکان وعدا مفعولا ۝ ثم رددنا لکم الکرۃ علیھم
وامددنٰکم باموال وبنین وجعلنٰکم اکثر نفیرا ۝
ان احسنتم احسنتم لانفسکم وان اساتم فلھا
فاذا جاء وعد الاٰخرۃ لیسوءا وجوھکم ولیدخلوا
المسجد کما دخلوہ اول مرۃ ولیتبروا ما علوا تتبیرا ۝

منزل ۴

### సూరయె బనీ ఇస్రాయీల్ 17 మక్కీ 111 వాక్యములు

### అమిత దయాళువును ప్రేమించువాడునగు అల్లాః పేర

1. మస్జిదె హరాము నుండి, మా శుభములు క్రమ్ముకొని యున్న మస్జిదె అఖ్సా-వఱకు, మా కొన్ని శక్తి సూచనలను చూపుటకు రాత్రివేళ తన భక్తుని దీసికొని పోయిన యాతఁడు పరమ పవిత్రుఁడు. నిశ్చయముగా ఆతఁడు వినువాఁడు, చూచువాఁడు. 2. మేము మూసాకు గ్రంథ మొసంగితిమి. దానిని ఇస్రాయీలియులకు సన్మార్గము బోధించునదిగఁజేసితిమి. మీరు నన్ను దప్ప మఱొకనిని రక్షకునిఁగాఁ జేసికొనకుఁడు అని వారితోఁ జెప్పఁబడెను. 3. నూహుతో పాటు ఎవరిని మేము ఎక్కించితిమో వారి సంతతి వారలార! నిశ్చయముగా నూహు కృతజ్ఞత చూపు భక్తుఁడుగ నుండెను. 4. మేము, ఇస్రాయీలు సంతతివారికి "మీరు దేశములో రెండు సారులు తప్పక ఉపద్రవములు కలిగింతురు. మీరు చాల మితిమీఱిపోవుదురు" అని స్పష్టముగా గ్రంథములో తెలిపితిమి. 5. పిదప మొదటి వాగ్దానము రాఁగా ఘోరయుద్ధము చేయు మా దాసులను మీ పైకి పంపితిమి. వారు పురములలోనికి దూరి వచ్చిరి. ఆ వాగ్దానము అయి తీరవలసి యుండెను. వారికంటె అధిక బలము మీకు నొసంగితిమి. ధనముతోను పుత్రులతోను మిమ్ము బలపఱచితిమి. మీ సైన్యమును అధికముగఁజేసితిమి. 7. మీరు మంచి చేసినచో మీకు మేలే చేసికొంటిరి. మీరు చెడుచేసినచో మీ కీడు కొఱకే. పిదప రెండవ వాగ్దానము రాఁగా మీ ముఖములను పాడు చేయుటకును మొదటిసారి మసీదులో దూఱినట్లు దూఱుటకును, అధికారము పొందిన చోట్లను నాశము చేయుటకును ఇతరులను పంపితిమి.

8. తసా-రబ్బుకుమ్-అన్-యర్-హమకుమ్-వ-ఇన్-
ఉత్తుమ్-ఉద్నా-వజ-అల్నా-జహన్నమ-లిల్-కాఫిరీన-
హసీరా. 9. ఇన్న-హాజల్-ఖుర్-ఆన-యహ్దీ-లిల్లతీ-
హియ-అఖ్-వము-వ-యుబష్షిరుల్-మూమినీ-నల్-
లజీన-యత్-మలూ-నస్-సాలిహాతి-అన్న-లహుమ్-
అజ్రన్-కబీరా. 10. వ-అన్నల్-లజీన-లా-యూమినూన-
బిల్-ఆఖిరతి-అత్తద్నా-లహుమ్-అజాబన్-అలీమా. 11.
వ-యద్-ఉల్-ఇన్-సాను-బిష్-షర్రి-దుఆ-అహూ-బిల్-
ఖైరి. వకా-నల్-ఇన్సాను-అజూలా. 12. వ-జఅల్-నల్-
లైఁ-వన్-నహార-ఆయతైని-ఫ-మహౌనా-ఆయ తల్-లైలి-
వ-జఅల్నా-ఆయతన్-నహారి-ముబ్-సిరతల్-లి-తబ్-
తగూ-ఫజ్లమ్-మిర్-రబ్బికుమ్-వలి-తఅ్-లమూ-అద-
దస్-సినీన-వల్-హిసాబ.వ-కుల్ల-షై-ఇన్-ఫస్స-ల్నాహు-
తఫ్-సీలా. 13. వ-కుల్ల-ఇన్-సానిన్-అల్-జమ్నాహు-తా-
ఇరహూ-ఫీ-ఉనుఖిహీ. వ-నుఖ్రిజు-లహూ-యౌమల్-
ఖియామతి-కితాబన్-యల్-ఖాహు-మన్షూరా. 14.
ఇఖ్రా-కితాబక-కఫా-బి-నఫ్సి-కల్-యౌమ-అలైక-
హసీబా. 15. మనిహ్-తదా-ఫ-ఇన్నమా-యహ్-తదీ-లి-
నఫ్-సిహీ-వమన్-జల్ల-ఫ-ఇన్నమా-యజిల్లు-అలైహా.
వలా-తజీరు-వాజిరతున్-విజ్ర-ఉఖ్రా. వమా-కున్నా-
ముఅజ్జి-బీన-హత్తా-నబ్-అస-రసూలా. 16. వ-ఇజా-
అరద్నా-అన్-నుహ్-లిక-ఖర్-యతన్-అమర్నా-ముత్-
రఫీహా-ఫ-ఫసఖూ-ఫీహా-ఫ-హఖ్ఖ-అలై-హల్-ఖౌలు-ఫ-
దమ్మర్నాహా-తద్మీరా. 17. వ-కమ్-అహ్లక్నా-మినల్-
ఖురూని-మిమ్-బఅ్ది-నూహిన్. వ-కఫా-బి-రబ్బిక-బి-
జునూబి-ఇబాదిహీ-ఖబీ-రమ్-బసీరా.

سبحٰن الذی ۱۵ ۲۸۴ بنی اسرآءیل ۱۷

عَسٰى رَبُّكُمْ اَنْ يَّرْحَمَكُمْ ۚ وَاِنْ عُدْتُّمْ عُدْنَا ۘ وَجَعَلْنَا جَهَنَّمَ
لِلْكٰفِرِيْنَ حَصِيْرًا ۝۸ اِنَّ هٰذَا الْقُرْاٰنَ يَهْدِيْ لِلَّتِيْ هِيَ اَقْوَمُ وَ
يُبَشِّرُ الْمُؤْمِنِيْنَ الَّذِيْنَ يَعْمَلُوْنَ الصّٰلِحٰتِ اَنَّ لَهُمْ اَجْرًا كَبِيْرًا ۝۹
وَّاَنَّ الَّذِيْنَ لَا يُؤْمِنُوْنَ بِالْاٰخِرَةِ اَعْتَدْنَا لَهُمْ عَذَابًا اَلِيْمًا ۝۱۰
وَيَدْعُ الْاِنْسَانُ بِالشَّرِّ دُعَآءَهٗ بِالْخَيْرِ ۭ وَكَانَ الْاِنْسَانُ عَجُوْلًا ۝۱۱
وَجَعَلْنَا الَّيْلَ وَالنَّهَارَ اٰيَتَيْنِ فَمَحَوْنَآ اٰيَةَ الَّيْلِ وَجَعَلْنَآ اٰيَةَ
النَّهَارِ مُبْصِرَةً لِّتَبْتَغُوْا فَضْلًا مِّنْ رَّبِّكُمْ وَلِتَعْلَمُوْا عَدَدَ السِّنِيْنَ
وَالْحِسَابَ ۭ وَكُلَّ شَيْءٍ فَصَّلْنٰهُ تَفْصِيْلًا ۝۱۲ وَكُلَّ اِنْسَانٍ اَلْزَمْنٰهُ
طٰۗىِٕرَهٗ فِيْ عُنُقِهٖ ۭ وَنُخْرِجُ لَهٗ يَوْمَ الْقِيٰمَةِ كِتٰبًا يَّلْقٰىهُ مَنْشُوْرًا ۝۱۳
اِقْرَاْ كِتٰبَكَ ۭ كَفٰى بِنَفْسِكَ الْيَوْمَ عَلَيْكَ حَسِيْبًا ۝۱۴ مَنِ اهْتَدٰى فَاِنَّمَا
يَهْتَدِيْ لِنَفْسِهٖ ۚ وَمَنْ ضَلَّ فَاِنَّمَا يَضِلُّ عَلَيْهَا ۭ وَلَا تَزِرُ وَازِرَةٌ
وِّزْرَ اُخْرٰى ۭ وَمَا كُنَّا مُعَذِّبِيْنَ حَتّٰى نَبْعَثَ رَسُوْلًا ۝۱۵ وَاِذَآ اَرَدْنَآ
اَنْ نُّهْلِكَ قَرْيَةً اَمَرْنَا مُتْرَفِيْهَا فَفَسَقُوْا فِيْهَا فَحَقَّ عَلَيْهَا
الْقَوْلُ فَدَمَّرْنٰهَا تَدْمِيْرًا ۝۱۶ وَكَمْ اَهْلَكْنَا مِنَ الْقُرُوْنِ مِنْۢ
بَعْدِ نُوْحٍ ۭ وَكَفٰى بِرَبِّكَ بِذُنُوْبِ عِبَادِهٖ خَبِيْرًۢا بَصِيْرًا ۝۱۷

منزل ۴

8. మీ ప్రభువు మిమ్ము కనికరింపవచ్చును. మీరు తిరిగి అటులే చేసితిరేని మేము కూడ తిరిగి అటులే
చేయుదుము. అవిశ్వాసుల కొఱకు నరకమును చెఱసాలగఁజేసి యున్నారము. 9. ఈ ఖురాను అన్నిటికంటె స్థిరమైన
చక్కని మార్గమును చూపుచున్నది. సత్కార్యములు చేయునట్టి విశ్వాసులకు గొప్ప పుణ్యమున్నది అను సంతోసవార్త
వారికి వినిపించుచున్నది. 10. పరలోకమును నమ్మనివారికి మేము దుఃఖకరమైన శిక్షను సిద్ధపఱచి యున్నామని
తెలుపుచున్నది. 11. మనుష్యుఁడు మేలు కోరుకొనునట్లు కీడును కోరుచున్నాఁడు. మనుష్యుఁడు చాల ఆత్ర పడువాఁడు.
12. మేము రాత్రిని పగటిని రెండు సూచనలుగఁజేసి యున్నారము. మరల మేము రాత్రి సూచనను కాంతి లేనిదిగఁ
జేసితిమి. మీరు దేవుని యనుగ్రహమును కోరుటకు వస్తువులను చూపునదిగ పగటి సూచనను జేసితిమి. మీరు
సంవత్సరముల సంఖ్యను లెక్కను తెలిసికొనుటకు అట్లు చేసితిమి. మేము ప్రతి విషయమును వివరించి స్పష్టముగాఁ
దెలిపితిమి. 13. ప్రతి మనుష్యునకును వాని కర్మ వాని మెడకే తగిలించి యున్నారము. తీర్పుదినము నందు ఒక
లేఖ దీసి వానికి చూపెదము. అది విప్పి వానికొసంగఁబడును. 14. నీవు నీ కర్మల పత్రము చదువుకొనుము. ఈ
దినము నీ (కర్మల) లెక్క చూచుకొనుటకు నీవే చాలును. 15. ఎవఁడు సన్మార్గమునకు వచ్చునో వాఁడు తన
మేలుకొఱకే వచ్చెను. ఎవఁడు దుర్మార్గుఁడాయెనో, వాఁడు తన కీడు కొఱకే దుర్మార్గుఁడాయెను. ఒకరి బరువు
మఱొకరు మోయరు. మేము ప్రవక్తను పంపకయే శిక్షించువారలము కాము. 16. మేము, ఒక పురమును నాశము
చేయవలెనని కోరినచో అందుసౌఖ్యములు అనుభవించు వారికి ఆజ్ఞ పంపుదుము. ఆ పిదప వారు అవిధేయత
చూపుదురు. కావున వారిపై మాట నిలుచును. ఆ పిదప వారిని నిర్మూలింతుము. 17. మేము నూహునకు తరువాత
అనేక జాతుల వారిని నాశము చేసితిమి. జనులు చేయు పాపములను తెలిసికొనుటకును చూచుటకును నీ ప్రభువు
చాలును.

18. మన్-కాన-యురీదుల్-ఆజిలత-అజ్జల్నా-లహూ-
ఫీహా-మా-నషాఉ-లిమన్-నురీదు-సుమ్మ-జఅల్నా-
లహూ-జహన్నమ-యస్-లాహా-మజ్-మూమమ్-మద్-
హూరా. 19. వ-మన్-అరాదల్-ఆఖిరత-వ-సఆ-లహా-
సఅ్-యహా-వహువ-మూమినున్-ఫ-ఉలా-ఇక-కాన-సఅ్-
యుహుమ్-మష్-కూరా. 20.కుల్లన్-నుమిద్దు-హాఉలాఇ-
వ-హాఉలా-ఇ-మిన్-అతాఇ-రబ్బిక. వమా-కాన-అతాఉ-
రబ్బిక-మహ్-జూరా. 21. ఉన్-జుర్-కైఫ-ఫజ్-జల్నా-
బఅ్-జహుమ్-అలా-బఅ్జిన్-. వలల్-ఆఖిరతు-అక్-
బరు-దరజాతిన్-వ-అక్బరు-తఫ్-జీలా. 22. లా-తజ్-
అల్-మఅల్లాహి-ఇలాహన్-ఆఖర-ఫ-తఖ్-ఉద-మజ్-
మూమమ్-మఖ్-జూలా. 23. వ-ఖజా-రబ్బుక-అల్లా-తఅ్-
బుదూ-ఇల్లా-ఇయ్యాహు-వ-బిల్-వాలి-దైని-ఇహ్-సానన్.
ఇమ్మా-యబ్-లుగన్న-ఇన్దకల్-కిబర-అహదు-హుమా-ఔ-
కిలా-హుమా-ఫలా-తఖుల్-లహుమా-ఉఫ్-ఫిన్-వలా-తన్-
హర్-హుమా-వ-ఖుల్-లహుమా-ఖౌలన్-కరీమా. 24.
వఖ్-ఫిజ్-లహుమా-జనా-హజ్-జుల్లి-మినర్-రహ్మతి-
వఖుర్-రబ్బిర్-హమ్-హుమా-కమా-రబ్బయానీ-సగీరా.
25. రబ్బుకుమ్-అఅ్లము-బిమా-ఫీ-నుఫూ-సికుమ్. ఇన్
తకూనూ-సాలి-హీన-ఫ-ఇన్నహూ-కాన-లిల్-అవ్వాబీన-
గఫూరా. 26. వ-ఆతి-జల్-ఖుర్బా-హఖ్-ఖహూ-వల్-
మిస్కీన-వబ్-నస్-సబీలి-వలా-తుబజ్-జిర్-తబ్-జీరా.
27. ఇన్నల్-ముబజ్-జిరీన-కానూ-ఇఖ్-వానష్-ష-
యాతీని. వ-కానష్-షైతాను-లి-రబ్బిహీ-కఫూరా. 28. వ-
ఇమ్మా-తుఅ్-రిజన్న-అన్-హుముబ్-తిగాఅ-రహ్-
మతిమ్-మిర్-రబ్బిక-తర్-జూహా-ఫఖుల్-లహుమ్-
ఖౌలమ్-మైసూరా. 29. వలా-తజ్-అల్-యదక-మగ్-లూ-
లతన్-ఇలా-ఉనుఖిక-వలా-తబ్-సుత్హా-కుల్లల్-బస్తి-
ఫ-తఖ్-ఉద-మలూమమ్-మహ్-సూరా.



من كان يريد العاجلة عجلنا له فيها ما نشاء لمن نريد ثم جعلنا
له جهنم يصلىها مذموما مدحورا ﴿١٨﴾ ومن اراد الاخرة وسعى لها
سعيها وهو مؤمن فاولئك كان سعيهم مشكورا ﴿١٩﴾ كلا نمد هؤلاء
وهؤلاء من عطاء ربك وما كان عطاء ربك محظورا ﴿٢٠﴾ انظر كيف
فضلنا بعضهم على بعض وللاخرة اكبر درجت واكبر تفضيلا ﴿٢١﴾
لا تجعل مع الله الها اخر فتقعد مذموما مخذولا ﴿٢٢﴾ وقضى ربك
الا تعبدوا الا اياه وبالوالدين احسانا اما يبلغن عندك الكبر
احدهما او كلهما فلا تقل لهما اف ولا تنهرهما وقل لهما قولا
كريما ﴿٢٣﴾ واخفض لهما جناح الذل من الرحمة وقل رب ارحمهما
كما ربيني صغيرا ﴿٢٤﴾ ربكم اعلم بما في نفوسكم ان تكونوا صلحين
فانه كان للاوابين غفورا ﴿٢٥﴾ وات ذا القربى حقه والمسكين
وابن السبيل ولا تبذر تبذيرا ﴿٢٦﴾ ان المبذرين كانوا اخوان
الشيطين وكان الشيطن لربه كفورا ﴿٢٧﴾ واما تعرضن عنهم ابتغاء
رحمة من ربك ترجوها فقل لهم قولا ميسورا ﴿٢٨﴾ ولا تجعل يدك
مغلولة الى عنقك ولا تبسطها كل البسط فتقعد ملوما محسورا ﴿٢٩﴾

ع ٢

منزل ٤

18. ఎవఁడు ఇహలోకము కోరునో అందు మాకు ఇష్టము వచ్చినంత మేము కోరిన వానికి తొందరగనే
యొసంగుదుము. పిదప వానికి నరకము నియమింతుము. అందువాఁడు అవమానము పొంది నెట్టఁబడిన వాఁడై
ప్రవేశించును. 19. ఎవఁడు పరలోకమును కోరి కృషి సలిపి విశ్వాసియై యుండునో అట్టివాని కృషి సఫలమగును.
20. వీరికిని వారికిని నీ ప్రభువు యొక్క అనుగ్రహము గలిగించుచున్నారము. నీ ప్రభువు యొక్క యనుగ్రహముకు
అడ్డు లేదు. 21. చూడుము. ఒకరికంటె నొకరికి మేమెట్లు ఘనత నొసంగితిమో! పరలోకమునందు గొప్ప దర్జాలును,
ఘనతయుఁ గలవు. 22. దేవునికి సాటిగ మఱొక దేవతను నియమింపకుము. అపుడు నీవు అవమానముపొంది
సహాయము లేని వాఁడవై కూర్చుందువు. 23. నీ ప్రభువు "తన్ను తప్ప నితరులను మీ రాధింప కూడదనియు
తల్లిదండ్రులకు మేలు చేయవలె"ననియు ఆజ్ఞాపించెను. నీ యెదుట వారిద్దఱిలో నొకరుగాని లేదా వారిద్దఱు గాని
ముసలితనము పొందినచో వారికి ఊఁ అని కూడ పలుకుము. వారిని గద్దింపకుము. వారితో మర్యాదతో మాటలాడుము.
24. వారియెడ భక్తి వినయములు గలిగియుండుము. "ఓ నా ప్రభువా! వారెట్లు నన్ను బాల్యమునందు పెంచిరో
అటులే నీవు వారి యెడల దయ చూపుము" అని పలుకుము. 25. మీ మనసులలోనున్నది, మీ ప్రభువునకు
బాగుగ తెలియును. మీరు మంచివారలుగనున్నచో క్షమాపణ కోరువారిని అతఁడు క్షమించును. 26.
బంధుత్వముగలవాని హక్కు వాని కిమ్ము. నిఱుపేదలకును, ప్రయాణికులకు నిమ్ము. వృథగా ఖర్చు చేయకుము.
27. నిశ్చయముగ, వృథాగ ఖర్చు చేయువారు సైతాను సహోదరులు. సైతాను తన ప్రభువునకు కృతఘ్నుఁడైనవాఁడు.
28. నీవు వారి నుండి ముఖము త్రిప్పికొనవలసి వచ్చినపుడు, నీకు నీ ప్రభువు అనుగ్రహము గలుగునని ఆశయుండి
దానికి నీవు వేచియుండినచో వారితో మృదువైన మాట పలుకుము. 29. నీ చేతిని నీ మెడకు కట్టుకొని యుండకుము.
దానిని పూర్తిగా కూడ విప్పివేయకుము. అట్లు చేసిన నీవు నింద పొందినవాడవై. శక్తిహీనుఁడవై కూర్చుందువు.

30. ఇన్న-రబ్బక- యబ్-సుతుర్-రిజ్ఖే-లిమన్-యషాఉ-వ-యఖ్ దిరు. ఇన్నహూ- కాన-బిఇబా-దిహీ-ఖబీరమ్-బసీరా. 31. వలా-తఖ్ తులూ-ఔలాదకుమ్-ఖష్-యత-ఇమ్-లా-ఖ్ఖిన్. నహ్ను-నర్-జుఖు-హుమ్-వ-ఇయ్యాకుమ్-ఇన్న-ఖత్-లహుమ్-కాన-ఖిత్-అన్-కబీరా. 32. వలా-తఖ్ రబుజ్-జినా-ఇన్నహూ-కాన-ఫాహి-షతన్-వసాఅ-సబీలా. 33. వలా-తఖ్-తులున్-నఫ్-సల్-లతీ-హ(ర్రమల్లాహు-ఇల్లా-బిల్-హఖ్ఖ్-ఖి-వమన్-ఖుతిల-మజ్ లూ-మన్-ఫఖద్-జఅల్నా-లి-వలి య్యిహీ-సుల్-తానన్-ఫలా-యుస్రిఫ్-ఫిల్-ఖత్లి-ఇన్నహూ-కాన-మన్-సూరా. 34. వలా-తఖ్-రబూ-మాలల్-యతీమి-ఇల్లా-బిల్లతీ-హియ-అహ్సను-హత్తా-యబ్-లుగ-అషుద్దహూ-వ-ఔఫూ-బిల్-అహ్ది-ఇన్నల్-అహ్ద-కాన-మస్-ఊలా. 35. వ-ఔఫుల్-కైల-ఇజా-కిల్తుమ్-వ-జినూ-బిల్-ఖిస్-తాసిల్-ముస్-తఖీమి. జాలిక ఖైరున్-వ-అహ్-సను-తావీలా. 36. వలా-తఖ్ ఫు-మాలైస-లక-బిహీ-ఇల్-మున్-ఇన్నస్-సమ్అ-వల్-బసర-వల్-పుఆద-కుల్లు-ఉలాఇక-కాన-అన్హు-మస్-ఊలా. 37. వలా-తమ్షి-ఫిల్-అర్జి-మరహన్-ఇన్నక-లన్-తఖ్-రిఖల్-అర్జ-వలన్-తబ్-లుగల్-జిబాల-తూలా. 38. కుల్లు-జాలిక-కాన-సయ్యి-ఉహూ-ఇన్ద-రబ్బిక-మక్-రూహా. 39. జాలిక-మిమ్మా-ఔహా-ఇలైక-రబ్బుక-మినల్-హిక్-మతి-వలా-తజ్ అల్-మఅల్లాహి-ఇలాహన్-ఆఖర-ఫ-తుల్ ఖా-ఫీ-జహన్నమ-మలూమమ్-మద్-హూరా. 40. అఫ-అస్-ఫాకుమ్-రబ్బుకుమ్-బిల్-బనీన-వత్-తఖజ-మినల్-మలా-ఇకతి-ఇనాసన్. ఇన్నకుమ్-ల-తఖూ-లూన-ఖౌలన్-అజీమా.

بنیٓ اسرآءیل ١٧ ٢٨٦ سبحٰن الذی ١٥

إِنَّ رَبَّكَ يَبْسُطُ الرِّزْقَ لِمَنْ يَّشَآءُ وَيَقْدِرُ ۚ إِنَّهُ كَانَ بِعِبَادِهِ
خَبِيرًا بَصِيرًا ﴿٣٠﴾ وَلَا تَقْتُلُوٓا أَوْلَادَكُمْ خَشْيَةَ إِمْلَاقٍ ۖ نَحْنُ نَرْزُقُهُمْ
وَإِيَّاكُمْ ۚ إِنَّ قَتْلَهُمْ كَانَ خِطْأً كَبِيرًا ﴿٣١﴾ وَلَا تَقْرَبُوا الزِّنٰىٓ إِنَّهُ كَانَ
فَاحِشَةً ۗ وَسَآءَ سَبِيلًا ﴿٣٢﴾ وَلَا تَقْتُلُوا النَّفْسَ الَّتِي حَرَّمَ اللّٰهُ إِلَّا
بِالْحَقِّ ۗ وَمَنْ قُتِلَ مَظْلُومًا فَقَدْ جَعَلْنَا لِوَلِيِّهِ سُلْطٰنًا فَلَا يُسْرِفْ
فِّي الْقَتْلِ ۖ إِنَّهُ كَانَ مَنْصُورًا ﴿٣٣﴾ وَلَا تَقْرَبُوا مَالَ الْيَتِيمِ إِلَّا بِالَّتِي
هِيَ أَحْسَنُ حَتّٰى يَبْلُغَ أَشُدَّهُ ۖ وَأَوْفُوا بِالْعَهْدِ ۖ إِنَّ الْعَهْدَ كَانَ
مَسْئُولًا ﴿٣٤﴾ وَأَوْفُوا الْكَيْلَ إِذَا كِلْتُمْ وَزِنُوا بِالْقِسْطَاسِ الْمُسْتَقِيمِ ۚ
ذٰلِكَ خَيْرٌ وَّأَحْسَنُ تَأْوِيلًا ﴿٣٥﴾ وَلَا تَقْفُ مَا لَيْسَ لَكَ بِهِ عِلْمٌ ۚ إِنَّ
السَّمْعَ وَالْبَصَرَ وَالْفُؤَادَ كُلُّ أُولٰٓئِكَ كَانَ عَنْهُ مَسْئُولًا ﴿٣٦﴾ وَلَا
تَمْشِ فِي الْأَرْضِ مَرَحًا ۖ إِنَّكَ لَنْ تَخْرِقَ الْأَرْضَ وَلَنْ تَبْلُغَ الْجِبَالَ
طُولًا ﴿٣٧﴾ كُلُّ ذٰلِكَ كَانَ سَيِّئُهُ عِنْدَ رَبِّكَ مَكْرُوهًا ﴿٣٨﴾ ذٰلِكَ مِمَّآ
أَوْحٰٓى إِلَيْكَ رَبُّكَ مِنَ الْحِكْمَةِ ۗ وَلَا تَجْعَلْ مَعَ اللّٰهِ إِلٰهًا آخَرَ
فَتُلْقٰى فِي جَهَنَّمَ مَلُومًا مَّدْحُورًا ﴿٣٩﴾ أَفَأَصْفٰكُمْ رَبُّكُمْ بِالْبَنِينَ وَ
اتَّخَذَ مِنَ الْمَلٰٓئِكَةِ إِنَاثًا ۚ إِنَّكُمْ لَتَقُولُونَ قَوْلًا عَظِيمًا ﴿٤٠﴾

منزل ٤

30. నిశ్చయముగ నీ ప్రభువు తాను కోరిన వారికి సంపదలు విశాలముగ నిచ్చును. అతఁడే తగ్గించును. అతఁడే తన దాసుల నెఱుంగువాఁడు చూచువాఁడు. 31. మీరు పేదఱికము వచ్చునను భయముతో మీ బిడ్డలను చంపకుఁడు. మేము వారికిని మీకును ఆహార మొసంగుచున్నారము. వారిని చంపుట నిశ్చయముగా ఘోరపాతకము. 32. వ్యభిచారమును సమీపింపకుఁడు. అది సిగ్గులేని పని. చాల చెడుత్రోవ. 33. న్యాయమునకు తప్ప దేవుఁడు నిషేధించిన యాత్మలను చంపకుఁడు. ఎవఁడు అన్యాయముగా చంపఁబడునో వాని వారసునకు అధికార (బలము) నొసంగి యున్నారము. కావున అతఁడు చంపుటను గూర్చి మితిమీఱి పోకూడదు. అతనికి సహాయ మొసంగఁబడును. 34. తండ్రిలేని బిడ్డ యుక్తవయస్సు పొందునంత వఱకు మంచిమార్గమున తప్ప వేఱు త్రోవన ఆ బిడ్డ సొత్తును సమీపింపకుఁడు. వాగ్దానమును పూర్తిచేయుఁడు. నిశ్చయముగా వాగ్ధానమును గూర్చి ప్రశ్న వచ్చును. 35. మీరు కొలుచునపుడు నిండుగా కొలిచియిండు. సరియగు త్రాసుతో తూచుఁడు. అది శ్రేష్ఠము. దాని ఫలితము చాల మంచిది. 36. నీకు తెలియని దాని వెంటఁబడకుము. నిశ్చయముగా చెవి, కన్ను, మనస్సు, వీని నన్నిటిఁగూర్చి ప్రశ్న వచ్చును. 37. నీవు భూమిపై విఱ్ఱవీఁగుచు నడవకుము. నిశ్చయముగ నీవు భూమిని చీల్పలేవు. ఎత్తులో పర్వతములకు చేరలేవు. 38. ఇవన్నియు దుర్మార్గములు. నీ ప్రభువునకు ఇష్టము కానివి. 39. ఇవి, నీ ప్రభువు నీకు పంపిన జ్ఞానయుక్తమైన విషయములలోనివి. నీవు దేవునితో పాటు మఱొక దైవమును చేర్పకుము. అట్లు చేసినచో నిందింపఁబడి నెట్టఁబడి నరకములో పడుదువు. 40. ఏమి? మీ ప్రభువు మీకు కుమారుల ప్రత్యేకముగా నొసంగి తన కొఱకు దేవదూతలను కుమార్తెలనుగ నేర్పరచుకొన్నాఁడా? మీరు చాల పెద్దమాట పలుకుచున్నారు.

41. వల-ఖద్-సర్రఫ్‌నా-ఫీ-హాజల్-ఖుర్-ఆని-లి-యజ్-జక్కరూ-వమా-యజీదుహుమ్-ఇల్లా-నుఫూరా-. 42. ఖుల్-లౌ-కాన-మఅహూ-ఆలిహతున్-కమా-యఖూలూన-ఇజల్-లబ్-తగౌ-ఇలా-జిల్-అర్షి-సబీలా. 43. సుబ్-హానహూ-వ-తఆలా-అమ్మా-యఖూలూన-ఉలువ్వన్-కబీరా. 44. తుసబ్బిహు-లహుస్-సమా-వాతుస్-సబ్-ఉ-వల్-అర్‌జు-వమన్-ఫీ-హిన్న-వ-ఇమ్-మిన్-షైఇన్-ఇల్లా-యుసబ్బిహు-బి-హమ్-దిహీ-వలా-కిల్-లా-తఫ్‌ఖహూన-తస్-బీహ-హుమ్-. ఇన్నహూ-కాన-హలీమన్-గఫూరా. 45. వ-ఇజా-ఖరా-తల్-ఖుర్-ఆన-జఅల్నా-బైనక-వబైనల్-లజీన-లా-యూమినూన-బిల్-ఆఖిరతి-హిజా-బమ్-మస్-తూరా. 46. వ-జఅల్నా-అలా-ఖులూ-బిహిమ్-అకిన్న-తన్-అన్-యఫ్-ఖహూహు-వఫీ-ఆజానిహిమ్-వఖ్‌రా. వ-ఇజా-జకర్త-రబ్బక-ఫిల్-ఖుర్-ఆని-వహ్‌దహూ-వల్‌లౌ-అలా-అద్-బారిహిమ్-నుఫూరా. 47. నహ్‌ను-అఅలము-బిమా-యస్-తమి-ఊన- బిహీ-ఇజ్-యస్-తమిఊన-ఇలైక-వ-ఇజ్-హుమ్-నజ్‌వా-ఇజ్-యఖూలుజ్-జాలిమూన-ఇన్-తత్త-బిఊన-ఇల్లా-రజులమ్-మస్-హూరన్. 48. ఉన్-జుర్-కైఫ-జర-బూలకల్-అయ్‌సాల-ఫ-జల్లూ-ఫలా-యస్-త-తీఊన-సబీలా. 49. వ-ఖాలూ-అ-ఇజా-కున్నా-ఇజా-మన్-వ-రుఫాతన్-అ-ఇన్నా-ల-మబ్-ఊసూన-ఖల్-ఖన్-జదీదా. 50. ఖుల్-కూనూ-హిజా-రతన్-ఔ-హదీదన్. 51. ఔ-ఖల్-ఖమ్-మిమ్మా-యక్-బురు-ఫీ-సుదూ-రికుమ్-ఫ-స. యఖూలూన-మన్-యు-ఈదునా. ఖులిల్ల జీ-ఫతరకుమ్-అవ్వల-మర్రతిన్-ఫస-యున్-గి-జూన-ఇలైక-రు-ఊస-హుమ్-వ-యఖూ-లూన-మతా-హువ. ఖుల్-అసా-అన్-యకూన-ఖరీబా.

سبحن الذی ۱۵ ۲۸۷ بنی اسرآءیل ۱۷

وَلَقَدْ صَرَّفْنَا فِیْ هٰذَا الْقُرْاٰنِ لِیَذَّكَّرُوْا ؕ وَمَا یَزِیْدُهُمْ اِلَّا نُفُوْرًا ﴿۴۱﴾ قُلْ
لَّوْ كَانَ مَعَهٗۤ اٰلِهَةٌ كَمَا یَقُوْلُوْنَ اِذًا لَّابْتَغَوْا اِلٰی ذِی الْعَرْشِ سَبِیْلًا ﴿۴۲﴾
سُبْحٰنَهٗ وَتَعٰلٰی عَمَّا یَقُوْلُوْنَ عُلُوًّا كَبِیْرًا ﴿۴۳﴾ تُسَبِّحُ لَهُ السَّمٰوٰتُ السَّبْعُ
وَالْاَرْضُ وَمَنْ فِیْهِنَّ ؕ وَاِنْ مِّنْ شَیْءٍ اِلَّا یُسَبِّحُ بِحَمْدِهٖ وَلٰكِنْ لَّا
تَفْقَهُوْنَ تَسْبِیْحَهُمْ ؕ اِنَّهٗ كَانَ حَلِیْمًا غَفُوْرًا ﴿۴۴﴾ وَاِذَا قَرَاْتَ الْقُرْاٰنَ
جَعَلْنَا بَیْنَكَ وَبَیْنَ الَّذِیْنَ لَا یُؤْمِنُوْنَ بِالْاٰخِرَةِ حِجَابًا مَّسْتُوْرًا ﴿۴۵﴾
وَّجَعَلْنَا عَلٰی قُلُوْبِهِمْ اَكِنَّةً اَنْ یَّفْقَهُوْهُ وَفِیْۤ اٰذَانِهِمْ وَقْرًا ؕ وَاِذَا
ذَكَرْتَ رَبَّكَ فِی الْقُرْاٰنِ وَحْدَهٗ وَلَّوْا عَلٰۤی اَدْبَارِهِمْ نُفُوْرًا ﴿۴۶﴾ نَحْنُ
اَعْلَمُ بِمَا یَسْتَمِعُوْنَ بِهٖۤ اِذْ یَسْتَمِعُوْنَ اِلَیْكَ وَاِذْ هُمْ نَجْوٰۤی اِذْ
یَقُوْلُ الظّٰلِمُوْنَ اِنْ تَتَّبِعُوْنَ اِلَّا رَجُلًا مَّسْحُوْرًا ﴿۴۷﴾ اُنْظُرْ كَیْفَ ضَرَبُوْا
لَكَ الْاَمْثَالَ فَضَلُّوْا فَلَا یَسْتَطِیْعُوْنَ سَبِیْلًا ﴿۴۸﴾ وَقَالُوْۤا ءَاِذَا كُنَّا
عِظَامًا وَّرُفَاتًا ءَاِنَّا لَمَبْعُوْثُوْنَ خَلْقًا جَدِیْدًا ﴿۴۹﴾ قُلْ كُوْنُوْا حِجَارَةً
اَوْ حَدِیْدًا ﴿۵۰﴾ اَوْ خَلْقًا مِّمَّا یَكْبُرُ فِیْ صُدُوْرِكُمْ ۚ فَسَیَقُوْلُوْنَ مَنْ
یُّعِیْدُنَا ؕ قُلِ الَّذِیْ فَطَرَكُمْ اَوَّلَ مَرَّةٍ ۚ فَسَیُنْغِضُوْنَ اِلَیْكَ
رُءُوْسَهُمْ وَیَقُوْلُوْنَ مَتٰی هُوَ ؕ قُلْ عَسٰۤی اَنْ یَّكُوْنَ قَرِیْبًا ﴿۵۱﴾

الربع

منزل۴

41. వారు బోధను గ్రహించుటకై అన్ని విధములుగ ఈ ఖురానులో వివరించి బోధించితిమి. కాని వారి తిరస్కారము హెచ్చగుచునే యున్నది. 42. వారు పలుకునట్లుగ దేవునితో పాటు ఇతర దైవములున్నచో, అపుడు వారు సింహాసనముగల వానిపై పోవుటకు మార్గము వెదకి యుందురు. అని ఓ ప్రవక్తా! పలుకుము. 43. అతఁడు పరమ పవిత్రుఁడు. వారి పలుకుల కంటె అతఁడు మిక్కిలి దూరముగ నున్నాఁడు. 44. ఏడు ఆకాశములును, భూమియు, అందుండువారును, అతని పవిత్రతను కొనియాడుచున్నారు. అతని స్తోత్రము చేయనది యొద్దియులేదు. కాని వారి స్తోత్రములు మీరు గ్రహింపలేరు. నిశ్చయముగా అతఁడు మిక్కిలి సహనము గలవాఁడు, క్షమించువాఁడు. 45. నీవు ఖురానును పఠించునపుడు నీ మధ్యను పరలోకమును విశ్వసింపనివారి మధ్యను, కనఁబడని తెర వేయుచున్నాము. 46. వారు గ్రహింపకుండునట్లు వారి మనస్సులపై తెరలను వారి చెవులలో భారము నుంచుచున్నాము. నీవు ఖురానులో నీ అద్వితీయ ప్రభువును గూర్చి పలుకునపుడు వారు తిరస్కరించుచు వెనుకకు తిరిగిపోవుదురు. 47. వారు నీ వైపున చెవియొగ్గి వినునపుడు వారెందులకు వినుచున్నారో అను విషయమును, వారు పరస్పరము గుసగుసలాడుచు “మీరు అనుసరించునట్టి యాతఁడు జాలవిద్య సోకిన యాతఁడు” అని ఆ దుర్మార్గులు పలుకునదియు, మాకు బాగుగ తెలియును. 48. చూడుము. వారు నిన్ను ఎట్టి యుదాహరణముతో పోల్చుచున్నారో! వారు సన్మార్గము తప్పిరి. కావున వారు మార్గము పొందరు. 49. “మేము ఎముకలై తునుకలు తునుకలైపోయిన పిదప క్రొత్త సృష్టియై లేచెదమా” అని వారు పలుకుదురు. 50. మీరు ఱాయి లేదా ఇనుము. 51. లేదా మీ హృదయములలో ఎద్దికష్టతరమైన సృష్టియని తోఁచునో యవి కండు' అని ఓ ప్రవక్తా! పలుకుము. “పిదప ఎవఁడు మమ్ము మరల లేపును” అని వారు పలుకుదురు. “మొదటిసారి ఎవఁడు మిమ్ము సృష్టించెనో అతఁడే” అని ఓ ప్రవక్తా! పలుకుము. ఇఁక వారు తమ తలలను నీ వైపునకు నూపి “మఱెపుడు అది సంభవించును” అని పలుకుదురు. అది బహుశ సమీపముననే యున్నది.

52. యౌమ-యద్-ఊకుమ్-ఫతస్-తజీ-బూన-బి-హమ్-దిహీ-వ-తజున్నూన-ఇల్-లబిస్-తుమ్-ఇల్లా-ఖలీలా. 53. వ-ఖుల్-లి-ఇబాదీ-యఖూ-లుల్లతీ-హియ-అహ్సను. ఇన్నష్-షైతాన-యన్-జగు-బైన-హుమ్-ఇన్నష్-షైతాన-కాన-లిల్-ఇన్సాని-అదువ్వమ్-ముబీనా. 54. రబ్బుకుమ్-అఅ్-లము-బికుమ్-ఇన్-యషా-యర్-హమ్-కుమ్-ఔ-ఇన్-యషా-యు-అజ్-జిబ్-కుమ్. వమా-అర్-సల్నాక-అలైహిమ్--వకీలా. 55. వ-రబ్బుక-అఅ్-లము-బిమన్-ఫిస్-సమా-వాతి-వల్-అర్జి.వల-ఖద్-ఫజ్-జల్నా-బఅ్-జన్-నబి-య్యీన-అలా-బఅ్జిన్-వ-ఆతై నా-దావూద-జబూరా. 56. ఖులిద్-ఉల్-లజీన-జ-అమ్తుమ్-మిన్-దూనిహీ-ఫలా-యమ్-లికూన-కష్-ఫజ్-జుర్రి-అన్-కుమ్-వలా-తహ్వీలా. 57. ఉలాఇ-కల్ల-జీన-యద్-ఊన-యబ్-తగూన-ఇలా-రబ్బి-హిముల్-వసీ-లత-అయ్యు-హుమ్-అఖ్రబు-వ-యర్-జూన-రహ్-మతహూ-వ-యఖాఫూన-అజాబహూ. ఇన్న-అజాబ-రబ్బిక-కాన-మహ్-జూరా. 58. వ-ఇమ్-మిన్-ఖర్యతిన్-ఇల్లా-నహ్ను-ముహ్లి-కూహా-ఖబ్ల-యౌమిల్-ఖియామతి-ఔ-ముఅజ్-జిబూహా-అజాబన్-షదీదన్-కాన-జాలిక-ఫిల్-కితాబి-మస్తూరా. 59. వమా-మనఅ్నా-అన్-నుర్సిల-బిల్-ఆయాతి-ఇల్లా-అన్-కజ్-జబ-బి-హల్-అవ్వ-లూన్. వ-ఆతైనా-సమూదన్-నాఖత-ముబ్-సిరతన్-ఫ-జలమూ-బిహా-వమా-నుర్-సిలు-బిల్-ఆయాతి-ఇల్లా-తఖ్-వీఫా. 60. వ-ఇజ్-ఖుల్నా-లక-ఇన్న-రబ్బక-అహాత-బిన్నాసి. వమా-జఅల్నర్-రూయల్-లతీ-అరైనాక-ఇల్లా-ఫిత్-నతల్-లిన్నాసి-వష్-షజరతల్-మల్-ఊనత-ఫిల్-ఖుర్-ఆని. వ-నుఖవ్వి-ఫుహుమ్-ఫ-మా-యజీ-దుహుమ్-ఇల్లా-తుగ్-యానన్-కబీరా.



يَوْمَ يَدْعُوكُمْ فَتَسْتَجِيبُونَ بِحَمْدِهٖ وَتَظُنُّونَ إِنْ لَّبِثْتُمْ إِلَّا
قَلِيلًا (٥٢) وَقُلْ لِّعِبَادِي يَقُولُوا الَّتِي هِيَ أَحْسَنُ إِنَّ الشَّيْطٰنَ يَنْزَغُ
بَيْنَهُمْ إِنَّ الشَّيْطٰنَ كَانَ لِلْإِنْسَانِ عَدُوًّا مُّبِينًا (٥٣) رَبُّكُمْ أَعْلَمُ بِكُمْ
إِنْ يَّشَأْ يَرْحَمْكُمْ أَوْ إِنْ يَّشَأْ يُعَذِّبْكُمْ وَمَآ أَرْسَلْنٰكَ عَلَيْهِمْ وَكِيلًا (٥٤)
وَرَبُّكَ أَعْلَمُ بِمَنْ فِي السَّمٰوٰتِ وَالْأَرْضِ وَلَقَدْ فَضَّلْنَا بَعْضَ
النَّبِيّٖنَ عَلٰى بَعْضٍ وَّاٰتَيْنَا دَاوٗدَ زَبُورًا (٥٥) قُلِ ادْعُوا الَّذِينَ زَعَمْتُمْ
مِّنْ دُونِهٖ فَلَا يَمْلِكُونَ كَشْفَ الضُّرِّ عَنْكُمْ وَلَا تَحْوِيلًا (٥٦) أُولٰٓئِكَ
الَّذِينَ يَدْعُونَ يَبْتَغُونَ إِلٰى رَبِّهِمُ الْوَسِيلَةَ أَيُّهُمْ أَقْرَبُ وَيَرْجُونَ
رَحْمَتَهٗ وَيَخَافُونَ عَذَابَهٗ إِنَّ عَذَابَ رَبِّكَ كَانَ مَحْذُورًا (٥٧) وَإِنْ
مِّنْ قَرْيَةٍ إِلَّا نَحْنُ مُهْلِكُوهَا قَبْلَ يَوْمِ الْقِيٰمَةِ أَوْ مُعَذِّبُوهَا عَذَابًا
شَدِيدًا كَانَ ذٰلِكَ فِي الْكِتٰبِ مَسْطُورًا (٥٨) وَمَا مَنَعَنَآ أَنْ نُّرْسِلَ
بِالْاٰيٰتِ إِلَّآ أَنْ كَذَّبَ بِهَا الْأَوَّلُونَ وَاٰتَيْنَا ثَمُودَ النَّاقَةَ مُبْصِرَةً
فَظَلَمُوا بِهَا وَمَا نُرْسِلُ بِالْاٰيٰتِ إِلَّا تَخْوِيفًا (٥٩) وَإِذْ قُلْنَا لَكَ إِنَّ رَبَّكَ
أَحَاطَ بِالنَّاسِ وَمَا جَعَلْنَا الرُّءْيَا الَّتِيٓ أَرَيْنٰكَ إِلَّا فِتْنَةً لِّلنَّاسِ وَ
الشَّجَرَةَ الْمَلْعُونَةَ فِي الْقُرْاٰنِ وَنُخَوِّفُهُمْ فَمَا يَزِيدُهُمْ إِلَّا طُغْيَانًا كَبِيرًا (٦٠)

منزل ٤

52. ఆ దినమున దేవుఁడు మిమ్ము పిలువఁగనే మీరు అతనిని కొనియాడుచు వత్తురు. మీరు అట కొంతసేపు మాత్రమే యుంటిమి అని తలంతురని పలుకుము. 53. నా భక్తులు చాల యుక్తమైన మంచిమాటలనే పలుకునట్లు వారితోఁ జెప్పుము. సైతాను వారి మధ్య తగవు కల్పించును. సైతాను మానవులకు స్పష్టమైన విరోధి. 54. మీ ప్రభువునకు మీ విషయము బాగుగఁ దెలియును. అతఁడు ఇష్టపడినచో మిమ్ము కరుణించును. కోరినచో మిమ్ము శిక్షించును. మేము (ఓ ముహమ్మదు!) నిన్ను వారి రక్షకునిఁగ నియమించిపంపలేదు. 55. ఆకాశములలోను భూమిలోనున్న వన్నియు నీ ప్రభువునకు బాగుగఁ దెలియును. కొందఱు ప్రవక్తలకు ఇతర ప్రవక్తల కంటె ఘనత నొసంగియున్నారము. దావూదునకు జబూరు గ్రంథ మొసంగితిమి. 56. దేవుని వదలి మీ రెవరిని దైవములుగ అనుకొనుచున్నారో వారిని పిలువుఁడు. మిమ్ముండి ఆపదను తొలఁగించుటకుఁగాని దానిని మార్చుటకుఁగాని వారికి అధికారము లేదు. 57. అవిశ్వాసులు ఎవరిని వేఁడుచున్నారో వారే తమ ప్రభువు సాన్నిధ్యమును పొందఁగోరుచున్నారు. అందెవరు దేవుని సాన్నిధ్యము ఎక్కువ పొందుదురో అని యత్నించుచున్నారు. వారు అతని దయను ఆశించుచున్నారు. అతని శిక్షకు భయపడుచున్నారు. నిశ్చయముగా నీ ప్రభు శిక్షకు భయపడవలసినదే. 58. మేము పునరుత్థాన దినమునకు ముందు ప్రతిపురమును నాశము చేసెదము. లేదా దానికి ఘోరమైన యాపద పంపెదము. ఇది గ్రంథములో వ్రాయఁబడి యున్నది. 59. పూర్వికులు సూచనలను తిరస్కరించినందు వలననే మేము సూచనలు పంపుటను ఆఁపివేసితిమి. మేము ఒంటెను సమూదునకు సూచనగా నొసంగితిమి. పిదప వారు దానికి అన్యాయము చేసిరి. మేము (ప్రజలను) భయపెట్టుటకు సూచనలను పంపుచున్నాము. 60. నీ ప్రభువు ప్రజలను ఆవరించియున్నాఁడు అని మేము నీతో చెప్పినది జ్ఞప్తికి తెచ్చికొనుము. మేము నీకు చూపిన దృశ్యము ప్రజల పరీక్షకుఁగాను. ఖురానులో శపింపఁబడియుండు వృక్షము పరీక్షకుఁగానే. మేము వారిని భయపెట్టు చుండఁగా వారి దుష్టత్వము చాల హెచ్చుచున్నది.

61. వ-ఇజ్-ఖుల్నా-లిల్-మలాఇక-తిస్-జుదూ-లి-
ఆదమ-ఫస-జదూ-ఇల్లా-ఇబ్లీస-ఖాల-అ-అస్-జుదు-
లిమన్-ఖలఖ్ఁత-తీనా. 62. ఖాల-అర-ఐతక-హాజేల్లజీ-
కర్రమ్‌త-తేలయ్యి-లఇన్-అఖ్-ఖర్-తని-ఇలా-యౌమిల్-
ఖియామతి-ల-అహ్-తనికన్న-జుర్రి-య్యతహూ-ఇల్లా-
ఖలీ-లా. 63. ఖాలజ్-హబ్-ఫమన్-తబితక-మిన్-హుమ్-
ఫ-ఇన్న-జహన్నమ-జజా-ఉకుమ్-జజా-అమ్-మౌఫూరా.
64. వస్-తఫ్-జిజ్-మనిస్-తతత్‌త-మిన్-హుమ్-బి-
సౌతిక-వ-అజ్‌లిబ్-అలైహిమ్-బి-ఖైలిక-వ-రజి-లిక-వ-
షారిక్-హుమ్-ఫిల్-అమ్-వాలి-వల్-ఔలాది-వఇద్-హుమ్.
వమా-య-ఇదు-హుముష్-షైతాను-ఇల్లా-గురూరా. 65.
ఇన్న-ఇబాదీ-లైస-లక-అలైహిమ్-సుల్-తానున్. వ-కఫా-
బి-రబ్బిక-వకీలా. 66. రబ్బుకు-ముల్లజీ-యుజ్‌జీ-
లకుముల్-ఫుల్క-ఫిల్-బహ్‌రి-లితబ్-తగూ-మిన్-ఫజ్-
లిహీ. ఇన్నహూ-కాన-బికుమ్-రహీమా, 67. వ-ఇజా-
మస్సకు-ముజ్-జుర్రు-ఫిల్-బహ్‌రి-జల్ల-మన్-తద్-ఊన-
ఇల్లా-ఇయ్యాహు ఫ-లమ్మా-నజ్జాకుమ్-ఇలల్-బర్రి-అత్-
రజ్-తుమ్. వ-కానల్-ఇన్సాను-కఫూరా. 68. అఫ-అమిన్-
తుమ్-అన్-యఖ్-సిఫ-బికుమ్-జానిబల్-బర్రి-ఔ-
యుర్‌సిల-అలైకుమ్-హాసిబన్-సుమ్మ-లా-తజిదూ-
లకుమ్-వకీలా. 69. అమ్-అమిన్తుమ్-అన్-యుఈ-
దకుమ్-ఫీహి-తారతన్-ఉఖ్రా-ఫ-యుర్-సిల-అలైకుమ్-
ఖాసిఫమ్-మినర్-రీహి-ఫ-యుగ్-రిఖకుమ్-బిమా-కఫర్-
తుమ్-సుమ్మ-లా త-జిదూ-లకుమ్-అలైనా-బిహీ-తబీఆ.



وَاِذْ قُلْنَا لِلْمَلٰٓئِكَةِ اسْجُدُوْا لِاٰدَمَ فَسَجَدُوْٓا اِلَّآ اِبْلِيْسَ ؕ قَالَ 10
ءَاَسْجُدُ لِمَنْ خَلَقْتَ طِيْنًا ۚ﴿٦١﴾ قَالَ اَرَءَيْتَكَ هٰذَا الَّذِيْ كَرَّمْتَ
عَلَيَّ لَئِنْ اَخَّرْتَنِ اِلٰى يَوْمِ الْقِيٰمَةِ لَاَحْتَنِكَنَّ ذُرِّيَّتَهٗٓ اِلَّا
قَلِيْلًا ﴿٦٢﴾ قَالَ اذْهَبْ فَمَنْ تَبِعَكَ مِنْهُمْ فَاِنَّ جَهَنَّمَ جَزَآؤُكُمْ
جَزَآءً مَّوْفُوْرًا ﴿٦٣﴾ وَاسْتَفْزِزْ مَنِ اسْتَطَعْتَ مِنْهُمْ بِصَوْتِكَ
وَاَجْلِبْ عَلَيْهِمْ بِخَيْلِكَ وَرَجِلِكَ وَشَارِكْهُمْ فِي الْاَمْوَالِ
وَالْاَوْلَادِ وَعِدْهُمْ ؕ وَمَا يَعِدُهُمُ الشَّيْطٰنُ اِلَّا غُرُوْرًا ﴿٦٤﴾ اِنَّ عِبَادِيْ
لَيْسَ لَكَ عَلَيْهِمْ سُلْطٰنٌ ؕ وَكَفٰى بِرَبِّكَ وَكِيْلًا ﴿٦٥﴾ رَبُّكُمُ الَّذِيْ
يُزْجِيْ لَكُمُ الْفُلْكَ فِي الْبَحْرِ لِتَبْتَغُوْا مِنْ فَضْلِهٖ ؕ اِنَّهٗ كَانَ بِكُمْ
رَحِيْمًا ﴿٦٦﴾ وَاِذَا مَسَّكُمُ الضُّرُّ فِي الْبَحْرِ ضَلَّ مَنْ تَدْعُوْنَ
اِلَّآ اِيَّاهُ ۚ فَلَمَّا نَجّٰىكُمْ اِلَى الْبَرِّ اَعْرَضْتُمْ ؕ وَكَانَ الْاِنْسَانُ
كَفُوْرًا ﴿٦٧﴾ اَفَاَمِنْتُمْ اَنْ يَّخْسِفَ بِكُمْ جَانِبَ الْبَرِّ اَوْ يُرْسِلَ
عَلَيْكُمْ حَاصِبًا ثُمَّ لَا تَجِدُوْا لَكُمْ وَكِيْلًا ﴿٦٨﴾ اَمْ اَمِنْتُمْ اَنْ
يُّعِيْدَكُمْ فِيْهِ تَارَةً اُخْرٰى فَيُرْسِلَ عَلَيْكُمْ قَاصِفًا مِّنَ
الرِّيْحِ فَيُغْرِقَكُمْ بِمَا كَفَرْتُمْ ثُمَّ لَا تَجِدُوْا لَكُمْ عَلَيْنَا بِهٖ تَبِيْعًا ﴿٦٩﴾



61. మేము దేవదూతలతో "మీరు ఆదమునకు సాష్టాంపడుఁడు" అని పలుకఁగా ఇబ్లీసు తప్ప అందఱు
సాష్టాంగపడిరి. "నీవు మట్టితో జేసిన మానవునికి నేను సాష్టాంగ పడవలయునా" అని ఇబ్లీసు పలికెను. 62. "సరే!
చూడుము. నీవు నాకంటె ఈతనికి ఘనత నొసంగితివిగదా! నీవు పునరుత్థాన దినము వఱకు నన్ను వదలినచో ఈతని
సంతానములో కొందఱిని తప్ప నందఱిని వశపఱచుకొందును" అని ఇబ్లీసు పలికెను. 63. "పొమ్ము. వారిలో నెవరు
నిన్ను అనుసరింతురో వారికిని, నీకును మీ యావత్తు మందికిని నరకము సంపూర్ణమైన శిక్షగా నున్నది. 64. నీవు నీ
శబ్దముతో వారిలో నెవరిని కదలింపఁగలవో కదలింపుము. నీ రౌతులతోను నీ కాలి బంటులతోను వారిపై దాడి
వెడలుము. సొత్తులలోను సంతానములోను వారికి భాగస్థుఁడవుగ ఉండుము. వారికి వాగ్దానము చేయుము. సైతాను
వారికి చేయు వాగ్దానము మోసము మాత్రమే. 65. నా భక్తులపై నీకెట్టి అధికారము లేదు. నీ ప్రభువు రక్షించుటకు
చాలును" అని దేవుఁడు సెలవిచ్చెను. 66.మీరు దేవుని యనుగ్రహము వెదకుటకై మీ కొఱకు నావలను సముద్రములో
నడుపునట్టి యాతఁడే మీ ప్రభువు, అతఁడే మీపై దయగలవాఁడు. 67. సముద్రములో మీకు ఆపద కలిగినపుడు
దేవుని తప్ప మీరు పిలుచుచున్న వారి నందఱిని మఱచిపోదురు. మిమ్ము రక్షించి ఒడ్డు మీఁదికి చేర్చిన పిదప మీరు
తిరస్కరింతురు. మానవుడు చాల కృతఘ్నుడు. 68. నేల మీదికి తెచ్చిన పిమ్మట దేవుఁడు మిమ్ము పూడ్చివేయునను
భీతి మీకు లేకపోయెనా! లేక మీపై ఱాళ్లను కురియించునట్టి తుఫాను పంపునను భీతిలేకపోయెనా! ఆ పిదప మీరు
మీ కొఱకు రక్షకుని పొందఁజాలరు. 69. లేక రెండవసారి మిమ్ము సముద్రములోఁ గొనిపోయి నావలను త్రెంపునట్టి
గొప్ప గాలిని మీపైన పంపి మీరు చూపిన కృతఘ్నుతకు మిమ్ము ముంచివేయునను భీతి లేకపోయెనా? ఆ పిదప
దానిఁగూర్చి మీ పక్షమున మమ్ము నడుగు వానిని మీరు పొందఁజాలరు.

70. వల-ఖద్-కర్రమ్నా-బనీ-ఆదమ-వ-హ-మల్నాహుమ్-
ఫిల్-బర్రి-వల్-బహ్రి-వ-రజఖ్నా-హుమ్-మినత్-తేయ్యి-
బాతి-వ-ఫజ్-జల్నా-హుమ్-అలా-కసీరిమ్-మిమ్మన్-
ఖలఖ్నా-తఫ్-జీలా. 71. యౌమ-నద్ఊ-కుల్ల-ఉనాసిమ్-
బి-ఇమా-మిహిమ్-ఫమన్-ఊతియ-కితాబహూ-బి-
యమీనిహీ-ఫ-ఉలా-ఇక-యఖ్-రఊన-కితా-బహుమ్-
వలా-యుజ్-లమూన-ఫతీలా. 72. వ-మన్-కాన-ఫీ-
హాజిహీ-అఅ్మా-ఫ-హువ-ఫిల్-ఆఖిరతి-అఅ్మా-వ-
అజల్లు-సబీలా. 73. వ-ఇన్-కాదూ-లి-యఫ్-తినూ-నక-
అనిల్ల-జీ-ఔ-హైనా-ఇలైక-లి-తఫ్-తరియ-అలైనా-
గైరహూ-వ-ఇజల్-లత్-తఖ-జూక-ఖలీలా. 74. వలౌ-లా-
అన్-సబ్-బత్నాక-లఖద్-కిత్త-తర్-కను-ఇలైహిమ్-షై-
అన్-ఖలీలా. 75. ఇజల్-ల-అజఖ్-నాక-జిఅ్-ఫల్-
హయాతి-వ-జిఅ్-ఫల్-మమాతి-సుమ్మ-లా-తజిదు-లక-
అలైనా-నసీరా. 76. వ-ఇన్-కాదూ-లయస్-తఫిజ్-జూనక-
మినల్-అర్జి.లి-యుఖ్-రిజూక-మిన్హా-వ-ఇజల్-
లాయల్-బసూన-ఖిలా-ఫక-ఇల్లా-ఖలీలా. 77. సున్నత-
మన్-ఖద్అర్-సల్నా-ఖబ్లక-మిర్-రుసులినా-వలా-తజిదు-
లి-సున్నతినా-తహ్వీలా. 78. అఖి-మిస్-సలాత-లి-
దులూ-కిష్-షమ్సి-ఇలా-గసఖిల్-లైలి-వఖుర్-ఆనల్-
ఫజ్రి. ఇన్న-ఖుర్-ఆనల్-ఫజ్రి-కాన-మష్-హూదా. 79.
వ-మినల్-లైలి-ఫత-హజ్జద్-బిహీ-నాఫి-లతల్-లక-అసా-
అన్-యబ్-అసక-రబ్బుక-మఖామమ్-మహ్-మూదా. 80.
వ-ఖుర్-రబ్బి-అద్-ఖిల్నీ-ముద్-ఖల-సిద్ఖిన్-వ-అఖ్-
రిజ్నీ-ముఖ్-రజసిద్ఖిన్-వజ్-అల్-లీ-మిల్-లదున్క-
సుల్-తానన్-నసీరా.

سبحن الذی ۱۵ ۲۹۰ بنی اسرآءیل ۱۷

ولقد كرمنا بني ادم وحملنهم في البر والبحر ورزقنهم من
الطيبت وفضلنهم على كثير ممن خلقنا تفضيلا (70) يوم
ندعوا كل اناس بامامهم فمن اوتي كتبه بيمينه فاولئك
يقرءون كتبهم ولا يظلمون فتيلا (71) ومن كان في هذه
اعمى فهو في الاخرة اعمى واضل سبيلا (72) وان كادوا ليفتنونك
عن الذي اوحينا اليك لتفتري علينا غيره واذا لاتخذوك
خليلا (73) ولولا ان ثبتنك لقد كدت تركن اليهم شيئا قليلا (74)
اذا لاذقنك ضعف الحيوة وضعف الممات ثم لا تجد لك
علينا نصيرا (75) وان كادوا ليستفزونك من الارض ليخرجوك
منها واذا لا يلبثون خلفك الا قليلا (76) سنة من قد ارسلنا
قبلك من رسلنا ولا تجد لسنتنا تحويلا (77) اقم الصلوة لدلوك
الشمس الى غسق اليل وقران الفجر ان قران الفجر كان
مشهودا (78) ومن اليل فتهجد به نافلة لك عسى ان يبعثك
ربك مقاما محمودا (79) وقل رب ادخلني مدخل صدق و
اخرجني مخرج صدق واجعل لي من لدنك سلطنا نصيرا (80)

منزل ۴

70. మేము ఆదము సంతానమునకు ఘనత నొసంగి యున్నాము. మేము నేలమీఁదను సముద్రములోను
వారికి సవారి నొసంగితిమి. పవిత్రమైన ఆహార వస్తువుల నొసంగితిమి. మేము సృష్టించిన వారిలో పెక్కురి కంటె
వారికి ఘనత నొసంగి యున్నాము. 71. మేము మానవులందఱికి వారి వారి నాయకులతో సహా తీర్పు దినమునందు
రప్పింతుము. అపుడు ఎవరికర్మల పత్రములు వారి కుడిచేతి కియ్యఁబడునో వారు తమ కర్మల, పత్రములను
చదువుదురు. వారికి రవ్వంతయు అన్యాయము జరుగదు. 72. ఎవఁడు ఇహలోకమునందు గ్రుడ్డిగా నుండెనో
యాతఁడు పరలోకమునందును గ్రుడ్డివాఁడు. మార్గమునుండి చాల దూరము పడినవాఁడగును. 73. మేము నీకు
పంపిన సందేశముకాక యితరము మాపై నీవు కల్పించుటను మేము పంపిన సందేశమునుండి నిన్ను తొలఁగించుటను
అవిశ్వాసులు కోరుచున్నారు. అపుడు వారు నిన్ను స్నేహితునిఁగ:జేసికొని యుందురు. 74. మేమునిన్ను స్థిరముగా
నుంచకపోయినచో తప్పక నీవు వారి వైపునకు కొంత ఒరిఁగియుందువు. 75. అటులైనచో తప్పక నీకు జీవితమునందును
చావునందును రెండింతల శిక్షను రుచిచూపి యుందుము. ఆ పిదప మా శిక్షనుండి తప్పించుటకు నెవఁడును
సహాయుఁడు నీకు లభించియుండఁడు. 76. అవిశ్వాసులు నిన్ను, ఈ భూమి (దేశము) నుండి వెడలఁగొట్టుటకు
నిన్ను కదలింపఁగోరుచున్నారు. అపుడు నీ తరువాత వారు కూడా కొద్దికాలము మాత్రమే ఉండఁగలరు. 77. పూర్వము
నుండియు మేము పంపిన మా ప్రవక్తల పద్ధతి యిటులే జరుగుచు వచ్చెను. నీవు మా పద్ధతిలో ఎట్టి మార్పు
పొందఁజాలవు. 78. సూర్యుఁడు వాలునప్పటినుండి రాత్రియై చీఁకటి పడు వఱకు నమాజును సలుపుము.
తెల్లవాఱునపుడు ఖురాను పఠింపుము. నిశ్చయముగ తెల్లవాఱువేళ ఖురాను పఠించునపుడు దేవదూతలు
వచ్చియుందురు. 79. రాత్రివేళ కొంత భాగము ఖురాను పఠించుచు మేలుకొని యుండుము. అది నీ కొఱకు
అధికముగా నున్నది. సమీపముననే స్తుతి స్థానమునందు నిన్ను నీ ప్రభువు నిలువఁబెట్టును.80. “ఓ నా ప్రభువా!
గౌరవముగా నన్ను ప్రవేశింపఁజేయుము. గౌరవముగా నన్ను గొనిపొమ్ము. నీ యొద్దనుండి నాకు అధికార సహాయము
నొసంగుము” అని ఓ ప్రవక్తా వేఁడుము.

وَقُلْ جَآءَ الْحَقُّ وَزَهَقَ الْبَاطِلُ اِنَّ الْبَاطِلَ كَانَ زَهُوْقًا ﴿٨١﴾
وَنُنَزِّلُ مِنَ الْقُرْاٰنِ مَا هُوَ شِفَآءٌ وَّرَحْمَةٌ لِّلْمُؤْمِنِيْنَ وَلَا يَزِيْدُ
الظّٰلِمِيْنَ اِلَّا خَسَارًا ﴿٨٢﴾ وَاِذَآ اَنْعَمْنَا عَلَى الْاِنْسَانِ اَعْرَضَ وَنَاٰ
بِجَانِبِهٖ وَاِذَا مَسَّهُ الشَّرُّ كَانَ يَـُٔوْسًا ﴿٨٣﴾ قُلْ كُلٌّ يَّعْمَلُ عَلٰى
شَاكِلَتِهٖ فَرَبُّكُمْ اَعْلَمُ بِمَنْ هُوَ اَهْدٰى سَبِيْلًا ﴿٨٤﴾ وَيَسْـَٔلُوْنَكَ
عَنِ الرُّوْحِ قُلِ الرُّوْحُ مِنْ اَمْرِ رَبِّيْ وَمَآ اُوْتِيْتُمْ مِّنَ الْعِلْمِ
اِلَّا قَلِيْلًا ﴿٨٥﴾ وَلَئِنْ شِئْنَا لَنَذْهَبَنَّ بِالَّذِيْٓ اَوْحَيْنَآ اِلَيْكَ ثُمَّ
لَا تَجِدُ لَكَ بِهٖ عَلَيْنَا وَكِيْلًا ﴿٨٦﴾ اِلَّا رَحْمَةً مِّنْ رَّبِّكَ اِنَّ فَضْلَهٗ
كَانَ عَلَيْكَ كَبِيْرًا ﴿٨٧﴾ قُلْ لَّئِنِ اجْتَمَعَتِ الْاِنْسُ وَالْجِنُّ عَلٰٓى
اَنْ يَّاْتُوْا بِمِثْلِ هٰذَا الْقُرْاٰنِ لَا يَاْتُوْنَ بِمِثْلِهٖ وَلَوْ كَانَ بَعْضُهُمْ
لِبَعْضٍ ظَهِيْرًا ﴿٨٨﴾ وَلَقَدْ صَرَّفْنَا لِلنَّاسِ فِيْ هٰذَا الْقُرْاٰنِ مِنْ
كُلِّ مَثَلٍ فَاَبٰٓى اَكْثَرُ النَّاسِ اِلَّا كُفُوْرًا ﴿٨٩﴾ وَقَالُوْا لَنْ نُّؤْمِنَ لَكَ
حَتّٰى تَفْجُرَ لَنَا مِنَ الْاَرْضِ يَنْۢبُوْعًا ﴿٩٠﴾ اَوْ تَكُوْنَ لَكَ جَنَّةٌ مِّنْ
نَّخِيْلٍ وَّعِنَبٍ فَتُفَجِّرَ الْاَنْهٰرَ خِلٰلَهَا تَفْجِيْرًا ﴿٩١﴾ اَوْ تُسْقِطَ السَّمَآءَ
كَمَا زَعَمْتَ عَلَيْنَا كِسَفًا اَوْ تَاْتِيَ بِاللّٰهِ وَالْمَلٰٓئِكَةِ قَبِيْلًا ﴿٩٢﴾

ع ٩

منزل ٤

81. వ-ఖుల్-జా-అల్-హేఖ్ఖు-వ-జహ-ఖల్-బాతేలు-ఇన్నల్-బాతేల-కాన-జహూఖా. 82. వనునజ్-జిలు-మినల్-ఖుర్-ఆని-మా-హువ-షిఫాఉన్-వ-రహ్-మతుల్-లిల్-మూమినీన-వలా-యజీ-దుజ్-జాలిమీన-ఇల్లా-ఖసారా. 83. వ-ఇజా-అన్-అమ్నా-అలల్-ఇన్సాని-అత్-రజ-వ-నఆ-బి-జానిబిహీ-వ-ఇజా-మస్సహు-హుష్-షర్రు-కాన-యఊసా. 84. ఖుల్-కుల్లున్-యత్-మలు-అలా-షాకి-లతిహీ. ఫ-రబ్బుకుమ్-అత్-లము-బి-మన్-హువ-అహ్దా-సబీలా. 85. వ-యస్-అలూ-నక-అనిర్-రూహి-ఖులిర్-రూహు. మిన్-అమ్రి-రబ్బీ-వమా-ఊతీ-తుమ్-మినల్-ఇల్మి-ఇల్లా-ఖలీలా. 86. వల-ఇన్-షీనా-ల-నజ్-హబన్న-బిల్లజీ-ఔ-హైనా-ఇలైక-సుమ్మ-లాతజిదు-లక-బిహీ-అలైనా-వకీలా. 87. ఇల్లా-రహ్-మతమ్-మిర్-రబ్బిక-ఇన్న-ఫజ్-లహూ-కాన-అలైక-కబీరా. 88. ఖుల్-ల-ఇనిజ్-తమ-అతిల్ఇన్సు-వల్-జిన్ను-అలా-అన్-యాతూ-బి-మిస్లి-హాజల్-ఖుర్-ఆని-లా-యాతూన-బి-మిస్-లిహీ-వలౌ-కాన-బఅ్-జుహుమ్-లి-బఅ్-జిన్-జహీరా. 89. వల-ఖద్-సర్రఫ్‌నా-లిన్నాసి-ఫీ-హాజల్-ఖుర్-ఆని-మిన్-కుల్లి-మసలిన్-ఫ-అబా. అక్-స-రున్నాసి-ఇల్లా-కుఫూరా. 90. వ-ఖాలూ-లన్-నూమిన-లక-హత్తా-తఫ్-జుర-లనా-మినల్-అర్జి-యమ్-బూఆ. 91. ఔ-తకూన-లక-జన్నతుమ్- మిన్- నఖీ-లిన్-వ-ఇన-బిన్-ఫ-తుఫజ్-జిరల్-అన్-హార-ఖిలా-లహా-తఫ్-జీరా. 92. ఔ-తుస్-ఖితస్-సమాఅ-కమా-జ-అమ్త-అలైనా-కిసఫన్-ఔ-తాతియ-బిల్లాహి-వల్-మలా-ఇకతి-ఖబీలా.

81. "సత్యము వచ్చెను. అసత్యము పాఱిపోయెను. నిశ్చయముగా అసత్యముపాఱిపోవునదియే" అని పలుకుము. 82. ముసల్మానులకు స్వస్థతయు దయయు కలిగించునట్టి విషయములను ఖురానులో పంపుచున్నారము. పాపాత్ములకు వాని వలన నష్టమే అధికమగును. 83. మేము మనుష్యునకు సౌఖ్యము లొసంగినపుడు అతఁడు ముఖము త్రిప్పికొని తొలఁగిపోవును. వానికి కీడు గలిగినపుడు ఆశ వదలును. 84. "ప్రతి వాఁడును తన మార్గమునుబట్టి పనిచేయుచున్నాఁడు. ఎవఁడు సన్మార్గము పొందెనో నీ ప్రభువునకు బాగుగఁ దెలియును" అని పలుకుము. 85. వారు ఆత్మను గూర్చి నిన్ను ప్రశ్నించుచున్నారు. "ఆత్మ నా ప్రభువు యొక్క ఆజ్ఞవలన నున్నది. మీ కొసంగఁబడిన జ్ఞానము స్వల్పమే" అని ఓ ప్రవక్త! పలుకుము. 86. మేము కోరినచో నీకు పంపిన సందేశమును లాగుకొని పోవుదము. ఆ పిదప దానిని గూర్చి మాకు విరోధముగా నీకు సహాయపడువాడెవఁడును దొరకఁడు. 87. కాని నీ ప్రభువు దయ వలన దాని నొసంగి యున్నాఁడు. అతని యనుగ్రహము నీపై అధికముగ నున్నది. 88. "ఈ ఖురానువంటిది కల్పించి తెచ్చుటకై మానవులును జిన్నాతులును చేరి ఒకరికొకరు తోడుపడినను, అట్టిది యెన్నఁటికిని తేఁజాలరు" అని పలుకుము. 89. మేము ఈ ఖురాను నందు ప్రజలకు పలువిధములైన విషయములను బోధించి యున్నాము. కాని పెక్కురు ప్రజలు తిరస్కరింపక యుండరు. 90. "నీవు భూమినుండి మా కొఱకు ఒక యూట ప్రవహింపఁజేయునంతవఱకు, 91. లేదా నీ కొఱకు ఒక ఖర్జూరపుతోఁట ద్రాక్షతోఁట ఏర్పడి అందు నీవు నీటికాలువలు ప్రవహింపఁజేయునంతవఱకు 92. లేదా నీవు పలుకునట్లుగ మాపై ఆకాశమును తునుకలు తునకలుగాఁజేసి పడవేయునంత వఱకు, లేదా యెట్టయెదుట దేవునిని దేవదూతలను నీవురప్పించునంతవఱకు.

93. ఔ-యకూన-లక-బైతుమ్-మిన్-జుఖ్-రుఫిన్-ఔ-
తర్ఖా-ఫిస్-సమాఇ. వలన్-నూమిన-లి-రుఖియ్యిక-హత్తా-
తునజ్-జిల-అలైనా-కితా-బన్-నఖ్-రఉ-హూ. ఖుల్-
సుబ్-హాన-రబ్బీ-హల్-కున్తు-ఇల్లా-బష-రర్-రసూలా. 94.
వమా-మన-అన్నాస-అన్-యూమినూ-ఇజ్-జా-అ-
హుముల్-హుదా-ఇల్లా-అన్-ఖాలూ-అ-బఅ-సల్లాహు-
బషరర్-రసూలా. 95. ఖుల్-లౌ-కాన-ఫిల్-అర్జి-మలా-
ఇకతున్-యమ్-షూన-ముత్-మఇన్నీన-ల-నజ్-జల్నా-
అలైహిమ్-మినస్-సమాఇ-మలకర్-రసూలా. 96. ఖుల్-
క ఫా-బిల్లాహి-షహీ-దమ్-బైనీ-వ-బైనకుమ్. ఇన్నహూ-
కాన-బి-ఇబాదిహీ-ఖబీరమ్-బసీరా. 97. వమన్-యహ్-
దిల్లాహు-ఫ-హువల్-ముహ్-తది-వ-మన్-యుజ్-లిల్-
ఫలన్-తజిద-లహుమ్-ఔలియాఅ-మిన్-దూనిహీ. వ-
నహ్-షురుహుమ్-యౌమల్-ఖియామతి-అలా-వుజూహి-
హిమ్-ఉమ్-యన్-వ-బుక్మన్-వ-సుమ్మన్-మావా-హుమ్-
జహన్నము. కుల్లమా-ఖబత్-జిద్నా-హుమ్-సఈరా. 98.
జాలిక-జజా-ఉహుమ్-బి-అన్నహుమ్-కఫరూ-బి-ఆయా-
తినా-వ-ఖాలూ-అ-ఇజా-కున్నా-ఇజా-మన్-వ-రుఫాతన్-
అ-ఇన్నా-ల-మబ్-ఊసూన-ఖల్-ఖన్-జదీదా. 99. అవ-
లమ్-యరౌ-అన్నల్లా-హల్లజీ-ఖల-ఖస్-సమా-వాతి-వల్-
అర్జ-ఖాదిరున్-అలా-అన్-యఖ్-లుఖ-మిస్-లహుమ్-
వ-జఅల-లహుమ్-అజలన్-లా-రైబ-ఫీహి. ఫ-అబజ్-
జాలిమూన-ఇల్లా-కుఫూరా. 100. ఖుల్-లౌ-అన్తుమ్-తమ్-
లికూన-ఖజా-ఇన-రహ్మతి-రబ్బీ-ఇజల్-ల-అమ్-
సక్తుమ్-ఖష్-యతల్-ఇన్ఫాఖ్. వ-కానల్-ఇన్సాను-
ఖతూరా.



أَوْ يَكُونَ لَكَ بَيْتٌ مِّن زُخْرُفٍ أَوْ تَرْقَىٰ فِي السَّمَاءِ ۖ وَلَن نُّؤْمِنَ
لِرُقِيِّكَ حَتَّىٰ تُنَزِّلَ عَلَيْنَا كِتَابًا نَّقْرَؤُهُ ۗ قُلْ سُبْحَانَ رَبِّي هَلْ
كُنتُ إِلَّا بَشَرًا رَّسُولًا ﴿٩٣﴾ وَمَا مَنَعَ النَّاسَ أَن يُؤْمِنُوا إِذْ جَاءَهُمُ
الْهُدَىٰ إِلَّا أَن قَالُوا أَبَعَثَ اللَّهُ بَشَرًا رَّسُولًا ﴿٩٤﴾ قُل لَّوْ كَانَ فِي
الْأَرْضِ مَلَائِكَةٌ يَمْشُونَ مُطْمَئِنِّينَ لَنَزَّلْنَا عَلَيْهِم مِّنَ السَّمَاءِ
مَلَكًا رَّسُولًا ﴿٩٥﴾ قُلْ كَفَىٰ بِاللَّهِ شَهِيدًا بَيْنِي وَبَيْنَكُمْ ۚ إِنَّهُ كَانَ
بِعِبَادِهِ خَبِيرًا بَصِيرًا ﴿٩٦﴾ وَمَن يَهْدِ اللَّهُ فَهُوَ الْمُهْتَدِ ۖ وَمَن
يُضْلِلْ فَلَن تَجِدَ لَهُمْ أَوْلِيَاءَ مِن دُونِهِ ۖ وَنَحْشُرُهُمْ يَوْمَ الْقِيَامَةِ
عَلَىٰ وُجُوهِهِمْ عُمْيًا وَبُكْمًا وَصُمًّا ۖ مَّأْوَاهُمْ جَهَنَّمُ ۖ كُلَّمَا خَبَتْ
زِدْنَاهُمْ سَعِيرًا ﴿٩٧﴾ ذَٰلِكَ جَزَاؤُهُم بِأَنَّهُمْ كَفَرُوا بِآيَاتِنَا وَقَالُوا
أَإِذَا كُنَّا عِظَامًا وَرُفَاتًا أَإِنَّا لَمَبْعُوثُونَ خَلْقًا جَدِيدًا ﴿٩٨﴾
أَوَلَمْ يَرَوْا أَنَّ اللَّهَ الَّذِي خَلَقَ السَّمَاوَاتِ وَالْأَرْضَ قَادِرٌ عَلَىٰ
أَن يَخْلُقَ مِثْلَهُمْ وَجَعَلَ لَهُمْ أَجَلًا لَّا رَيْبَ فِيهِ فَأَبَى الظَّالِمُونَ
إِلَّا كُفُورًا ﴿٩٩﴾ قُل لَّوْ أَنتُمْ تَمْلِكُونَ خَزَائِنَ رَحْمَةِ رَبِّي إِذًا
لَّأَمْسَكْتُمْ خَشْيَةَ الْإِنفَاقِ ۚ وَكَانَ الْإِنسَانُ قَتُورًا ﴿١٠٠﴾



93. లేదా నీ కొఱకు ఒక బంగారు ఇల్లు ఉండునంతవఱకు, లేదా నీవు ఆకాశముపై కెక్కిపోవునంతవఱకు నీ
మాట నమ్మము. మేము చదువఁగల్గినట్లు గ్రంథమును నీవు మా వద్దకు తీసికొనివచ్చు నంతవఱకు నీవు ఆకాశముపై
కెక్కినది నమ్మము" అని పలికిరి. 'నా ప్రభువు పరమ పవిత్రుఁడు. నేను ప్రవక్తగ పంపఁబడిన మానవుఁడను మాత్రమే'
అని ఓ ప్రవక్తా! పలుకుము. 94. ప్రజల యొద్దకు (బోధ) రాఁగా 'ఏమి? దేవుఁడు మానవుని ప్రవక్తగా పంపినాఁడా'
అని విశ్వసింపకుండిరి. 95. "భూమి మీఁద దేవదూతలు నివసించుచు తిరుగుచున్నచో మేము వారి కొఱకు దేవదూతను
ప్రవక్తగా పంపియుందుము" అని పలుకుము. 96. "నాకును మీకును మధ్య దేవుని సాక్ష్యమే చాలును. అతఁడు
తన భక్తులను బాగుగ నెఱుంగుచు చూచుచున్నాఁడు" అని ఓ ప్రవక్త! పలుకుము. 97. దేవుఁడు ఎవరికి మార్గము
చూపునో వారే మార్గము పొందువారు. మఱెవరిని దారి తప్పించునో వారికి దేవుని దప్ప నితరులెవరిని స్నేహితులఁగా
నీవు పొందఁజాలవు. మేము పునరుత్థాన దినమునందు వారిని అంధులుగ మూఁగలుగ చెవిటివారలుగఁ జేసి
తలక్రిందులుగ వారి ముఖములతో నడపుదుము. వారి నివాసము నరకము. అది చల్లారునపుడెల్ల వారికై అగ్నిని
పేల్చుచుందుము. 98. వారు మా సూచనలను తిరస్కరించి నందులకును, "ఎముకలై ముక్కలైపోయిన పిదప
మేము మరల క్రొత్తగాఁజేయఁబడుదుమా!" అని వారు పలికినందులకును, ఇది వారికిఁగల శిక్ష. 99. ఏమి ఆకాశములను
భూమిని సృష్టించినట్టి దేవుఁడు తమవంటి వారిని సృష్టించుటకు శక్తిగలిగి యున్నాఁడు అని వారు తెలిసికొనలేదా.
వారికి ఒక కాలము నియమించి యున్నాఁడు. అందెట్టి సందేహము లేదు. కాని పాపాత్ములు కృతఘ్నుత చూపక
యుండరు. 100. నా ప్రభువు యొక్క అనుగ్రహపు ఖజానాలు మీ చేతిలో నున్నచో అవి ఖర్చు అయిపోవునను భీతిచే
వానిని (ఖర్చుచేయక) ఆఁపియుందురు. మానవుఁడు చాల లోభిగ నున్నాఁడు.

101. వల-ఖద్-ఆతైనా-మూసా-తిస్ తే-ఆయాతిమ్-బయ్యి-నాతిన్-ఫస్-అల్ బనీ-ఇస్రా-ఈఁల-ఇజ్-జాఅ-హుమ్-ఫ-ఖాల-లహూ-ఫిర్-ఔను-ఇన్నీ-ల-అజున్ను-కయా-మూసా-మస్-హూరా. 102. ఖాల-లఖద్-అలిమ్త-మా-అన్-జల-హా-ఉలాఇ-ఇల్లా-రబ్బుస్-సమా-వాతి-వల్-అర్జి-బసా-ఇర-వ-ఇన్నీ-ల-అజున్నుక-యా-ఫిర్-ఔను-మస్-బూరా. 103. ఫ-అరాద-అన్-యస్-తఫిజ్-జహుమ్-మినల్-అర్జి-ఫ-అగ్-రఖ్నాహు-వ-మమ్-మఅహూ-జమీ అ, 104. వ-ఖుల్నా-మిమ్-బఅదిహీ-లి-బనీ-ఇస్రాఈఁ-లస్-కునుల్-అర్జ-ఫ-ఇజా-జాఅ-వఅ్-దుల్-ఆఖిరతి-జీనా-బికుమ్-లఫీఫా. 105. వ-బిల్-హఖ్ఖి-అన్-జల్-నాహు-వ-బిల్-హఖ్-ఖి-నజల్. వమా-అర్-సల్నాక-ఇల్లా-ముబష్-షిరన్-వ-నజీరా. 106. వ-ఖుర్-ఆనన్-ఫ-రఖ్-నాహు-లి-తఖ్-ర-అహూ-అలన్నాసి-అలా-ముక్-సిన్-వ-నజ్-జల్నాహు-తన్-జీలా. 107. ఖుల్-ఆమినూ-బిహీ-ఔ-లా-తూమినూ-ఇన్నల్ల-జీన-ఊఁతుల్-ఇల్మ-మిన్-ఖబ్లిహీ-ఇజా-యుత్లా-అలైహిమ్-యఖిర్రూన-లిల్-అజ్-ఖాని-సుజ్జదన్-. 108. వ-యఖూ-లూన-సుబ్-హాన-రబ్బినా-ఇన్-కాన-వఅ్దు-రబ్బినా-ల-మఫ్-ఊఁలా. 109. వ-యఖిర్రూన-లిల్-అజ్-ఖాని-యబ్-కూన-వ-యజీ-దుహుమ్-ఖుషూఅ. 110. ఖులిద్-ఉల్లాహ-అవిద్-ఉర్-రహ్మాన. అయ్యమ్-మా-తద్-ఊఁ-ఫల-హుల్-అస్మా-ఉల్-హుస్నా-వలా-తజ్ హర్-బి-సలాతిక-వలా-తుఖాఫిత్-బిహా-వబ్-తగి-బైన-జాలిక-సబీలా. 111. వ-ఖులిల్-హమ్దు-లిల్లా-హిల్లజీ-లమ్-యత్-తఖిజ్-వలదన్-వ-లమ్-యకుల్-లహూ-షరీకున్-ఫిల్-ముల్కి-వలమ్-యకుల్-లహూ-వలియ్యుమ్-మినజ్-జుల్లి-వకబ్బిర్ హు-తక్బీరా.



وَلَقَدْ اٰتَيْنَا مُوْسٰى تِسْعَ اٰيٰتٍۭ بَيِّنٰتٍ فَسْـَٔلْ بَنِيْٓ اِسْرَآءِيْلَ اِذْ جَآءَهُمْ
فَقَالَ لَهٗ فِرْعَوْنُ اِنِّيْ لَاَظُنُّكَ يٰمُوْسٰى مَسْحُوْرًا ﴿١٠١﴾ قَالَ لَقَدْ عَلِمْتَ مَآ
اَنْزَلَ هٰٓؤُلَآءِ اِلَّا رَبُّ السَّمٰوٰتِ وَالْاَرْضِ بَصَآئِرَ ۚ وَاِنِّيْ لَاَظُنُّكَ
يٰفِرْعَوْنُ مَثْبُوْرًا ﴿١٠٢﴾ فَاَرَادَ اَنْ يَّسْتَفِزَّهُمْ مِّنَ الْاَرْضِ فَاَغْرَقْنٰهُ وَ
مَنْ مَّعَهٗ جَمِيْعًا ﴿١٠٣﴾ وَّقُلْنَا مِنْۢ بَعْدِهٖ لِبَنِيْٓ اِسْرَآءِيْلَ اسْكُنُوا
الْاَرْضَ فَاِذَا جَآءَ وَعْدُ الْاٰخِرَةِ جِئْنَا بِكُمْ لَفِيْفًا ﴿١٠٤﴾ وَبِالْحَقِّ اَنْزَلْنٰهُ
وَبِالْحَقِّ نَزَلَ ۗ وَمَآ اَرْسَلْنٰكَ اِلَّا مُبَشِّرًا وَّنَذِيْرًا ﴿١٠٥﴾ وَقُرْاٰنًا فَرَقْنٰهُ
لِتَقْرَاَهٗ عَلَى النَّاسِ عَلٰى مُكْثٍ وَّنَزَّلْنٰهُ تَنْزِيْلًا ﴿١٠٦﴾ قُلْ اٰمِنُوْا بِهٖٓ اَوْ
لَا تُؤْمِنُوْا ۗ اِنَّ الَّذِيْنَ اُوْتُوا الْعِلْمَ مِنْ قَبْلِهٖٓ اِذَا يُتْلٰى عَلَيْهِمْ
يَخِرُّوْنَ لِلْاَذْقَانِ سُجَّدًا ﴿١٠٧﴾ وَّيَقُوْلُوْنَ سُبْحٰنَ رَبِّنَآ اِنْ كَانَ
وَعْدُ رَبِّنَا لَمَفْعُوْلًا ﴿١٠٨﴾ وَيَخِرُّوْنَ لِلْاَذْقَانِ يَبْكُوْنَ وَيَزِيْدُهُمْ
خُشُوْعًا ﴿١٠٩﴾ قُلِ ادْعُوا اللّٰهَ اَوِ ادْعُوا الرَّحْمٰنَ ۗ اَيًّا مَّا تَدْعُوْا فَلَهُ الْاَسْمَآءُ
الْحُسْنٰى ۚ وَلَا تَجْهَرْ بِصَلَاتِكَ وَلَا تُخَافِتْ بِهَا وَابْتَغِ بَيْنَ ذٰلِكَ
سَبِيْلًا ﴿١١٠﴾ وَقُلِ الْحَمْدُ لِلّٰهِ الَّذِيْ لَمْ يَتَّخِذْ وَلَدًا وَّلَمْ يَكُنْ لَّهٗ
شَرِيْكٌ فِي الْمُلْكِ وَلَمْ يَكُنْ لَّهٗ وَلِيٌّ مِّنَ الذُّلِّ وَكَبِّرْهُ تَكْبِيْرًا ﴿١١١﴾

منزل ٤

101. మేము మూసాకు స్పష్టమైన తొమ్మిది సూచనల నొసంగితిమి. అతఁడు ఇస్రాయీలియుల వద్దకు వచ్చినపుడు, ఫిరౌను అతనితో "ఓ మూసా! నీ పై జాల విద్యచేయఁబడినది. అని నేను తలఁచుచున్నాను" అని పలికిన దానిఁగూర్చి యిస్రాయీలియుల నడుగుము. 102. "ఈ సూచనలు భూమ్యాకాశముల ప్రభువు పంపియున్నాఁడని నీకుఁ దెలిసియే యున్నది. ఓ ఫిరౌను! నీవు నశింపనున్నావు అని నేను తలఁచుచున్నాను" అని మూసా పలికెను. 103. ఆ పిదప ఫిరౌను వారిని దేశము నుండి వెడలఁగొట్టఁగోరెను. పిదప ఫిరౌనును, అతని వెంట నుండిన వారినందఱిని మేము ముంచి వేసితిమి. 104. అతని పిమ్మట మీరు భూమిలో వసింపుఁడు. పరలోక వాగ్దానము వచ్చినపుడు మిమ్మొ చేర్చి తెచ్చెదము" అని ఇస్రాయీలియులతో మేము పలికితిమి. 105. మేము ఈ ఖురానును సత్యముతో పంపితిమి. అది సత్యముతోనే వచ్చినది. సంతోషపు వార్త వినిపించువాఁడవుగను భయపెట్టువాఁడవుగను నిన్ను పంపితిమి. 106. నీవు నిదానముగ ఖురానును పఠించి ప్రజలకు వినిపించుటకు దానిని విడి విడిగాఁజేసి పంపితిమి. దానిని కొంచెము కొంచెముగా నంపితిమి. 107. మీరు ఖురానును నమ్ముఁడు నమ్మకుండుఁడు. దానికి పూర్వము ఎవరికి (శాస్త్ర) జ్ఞాన మొసంగఁబడెనో వారి యెదుట అది పఠింపఁబడునపుడు వారు చుబుకముల బలమున సాష్టాంగపడుదురు. 108. "మా ప్రభువు పరమ పవిత్రుఁడు. మా ప్రభువు వాగ్దానము పూర్తి అయి తీరును" అని పలుకుదురు. 109. వారు ఏడ్చుచు చుబుకముల బలమున పడుదురు. "ఈ ఖురాను వారికి వినయము హెచ్చించును" అని పలుకుము. 111. "అల్లా! అనియు లేక రహ్మాను అనియు పిలువుఁడు. ఎద్దానితో పిలిచినను మంచిదియే. అవన్నియు ఆతని మంచి పేర్లే" అని పలుకుము. నీ నమాజులో నీవు చాల గట్టిగా పఠింపకుము. నిశ్శబ్దముగా కూడ పఠింపకుము. మధ్యనుండు మార్గము అవలంభింపుము. 112. సంతానము లేనట్టియు అధికారమునందు సాటిలేనట్టియు, శక్తిలేని కారణముచే తనకు సహాయుఁడు అవసరము లేనట్టియు దేవునికే సర్వస్తోత్రములున్నవి" అని పలుకుము. నీవు ఆతని మహిమను గొప్పగాఁదలఁచి కొనియాడుము.